ఈనాడు

తూర్పుగోదావరి

గురువారం 24 జనవరి 2019 16 పేజీలు

## 27న జేఎన్‌టీయూకే పూర్వ విద్యార్థుల కలయిక

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే ప్రాంగణంలో ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల అసోసియేషన్ (ఎకోశాక్) ఆధ్వర్యంలో ఈ నెల 27న ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్నట్లు ఎకోశాక్ సెక్రటరీ, కళాశాల ప్రిన్సిపల్ పి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్‌టీయూకే ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు హాజరవుతారన్నారు. అనంతరం ఎకోశాక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

విశాలాంధ్ర

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

గురువారం 24 జనవరి 2019 12 పేజీలు

## 27న పూర్వవిద్యార్థుల సమ్మేళనం

విశాలాంధ్ర-కాకినాడ: జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఇంజనీరింగ్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ కాకినాడ (ఎకోశాక్) ఆధ్వర్యంలో నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఈనెల 27వ తేదీన నిర్వహించనున్నట్లు ఎకోశాక్ జనరల్ సెక్రటరీ ప్రొ.పి.సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జెఎన్‌టియుకె పూర్వ విద్యార్థి, ఉపకులపతి ప్రొ.ఎం.రామలింగరాజు హాజరవుతారన్నారు. పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం ఉదయం అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి హాజరు కావాలని సుబ్బారావు కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎకోశాక్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు ఆయన వివరించారు.